క్లుప్తంగా

కేజీబీవీ ప్రత్యేకాధికారిగా రజిత


రజిత

నేరడిగొండ: నేరడిగొండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారిగా రజిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్‌వో జయశ్రీ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ఆమెను విధుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కేజీబీవీలో పని చేస్తున్న మమత, సాయిని ఇన్‌చార్జిలుగా వ్యవహరించారు. ఉట్నూర్‌లో పని చేస్తున్న రజిత ఇక్కడికి ఎస్‌వోగా బదిలీపై వచ్చారు. ఆమెను కేజీబీవీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఆలయ వార్షికోత్సవం

బోథ్: మండలంలోని కౌఠ శబరిమాత ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శబరిమాత ఉత్సవ విగ్రహాన్ని భజనలు. పాటలు, సంస్కృతిక నృత్యాలతో పుర వీధుల గుండా ఊరేగించారు. శివానంద భారతి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దు


మాట్లాడుతున్న మాడవార్ హరీష్

బేల: విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని జిల్లా ఏబీవీపీ హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కార్పొరేట్ కళాశాలల తీరుతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి స్పందించి విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కళాశాలలపై కేసులు నమోదు చేయాలన్నారు. సమావేశంలో ఏబీవీపీ నాయకులు నార్లవార్ అజయ్, ప్రీతం, పవన్‌రెడ్డి, సాయి, నిలేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ అనిల్‌జాదవ్

నేరడిగొండ: మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దర్బతండా గ్రామాన్ని సందర్శించారు. దర్బతండా నుంచి ధన్నూర్ వరకు రోడ్డు దెబ్బతినడంతో జెడ్పీటీసీ నిధులు రూ.2 లక్షలతో గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. అనంతరం దర్బ గ్రామానికి చెందిన చిన్నయ్య అనారోగ్యానికి గురవడంతో ఆయనను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ అంబేకర్ పండరి, గాదె శంకర్, ఆదుముల్ల భూషన్, రాంపెద్ద బాపు, జాదవ్ సుజీల్, హరీష్, బలరాం నాయక్, రమేష్, తులసీరాం, ఉత్తం పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సిరికొండ: మండలంలో ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం శుక్రవారం సాదాసీదాగా సాగింది. మండలానికి చెందిన వివిధశాఖ అధికారులు డుమ్మాకొట్టడడంతో ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు హాజరు కాకుంటే సమస్యలు ఎవరికి చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుంరం చంద్రకళ, వైస్ ఎంపీపీ సాంబ్లే సాగర్‌బాయి, ఎంపీడీవో సురేష్, తహసీల్దార్ సర్ఫారాజ్‌ఖాన్, సర్పంచ్, ఎంపీటీలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి


రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌వో బాలు

ఇచ్చోడ: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిషనల్ డీఎంహెచ్‌వో బాలు అన్నారు. శుక్రవారం ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రులకు వచ్చే రోగుల వివరాలను రికార్డులతో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

సిలిండర్ ధర తగ్గించాలి

- ఆందోళన చేపట్టిన బీఆర్‌ఎస్, సీపీఐ



ఎదులాపురం: నిరసన తెలుపుతున్న నాయకులు

ఎదులాపురం: పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఎదుట కట్టెల పొయ్యి వెలిగించి, ఖాళీ సిలిండర్‌ను నిరసన తెలిపారు. ఏన్నడూ లేని విధంగా బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచుతూ సామాన్యుడిపై మోయలేని భారం మోపుతుందన్నారు. ఇందులో ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు ముడుపు నళినీరెడ్డి, సీపీఐ నాయకులు ఎస్.అరుణ్‌కుమార్, గేడం పొచ్చిరాం, కొడప సురేశ్, కె. వినోద, బేగం, రేఖ పాల్గొన్నారు.

బోథ్: పెరిగిన సిలిండర్ ధరను తగ్గించాలని బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ పేదల నడ్డి విరుస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుక్మణ్‌సింగ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహెర్ బిన్‌సలాం, వైస్ చైర్మన్ లింబాజీ, అమృత్ రావ్ పాటిల్, లోలపు పోశెట్టి పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: కేంద్ర ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని ఎంపీపీ పోటే శోభాబాయి విమర్శించారు. శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. మళ్లీ ప్రజలు కట్టెల పొయ్యి పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, షెక్ సుఫీయన్, దేవ్‌పూజే మారుతి, శివాజీ పాల్గొన్నారు.

నేరడిగొండ: గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ మండల కేంద్రంలోని సర్వీసు రోడ్డుపై జెడ్పీటీసీ అనిల్ జాదవ్, నాయకులు నిరసన తెలిపారు. పేద వర్గాల శ్రమను దోచుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, మండల అధ్యక్షుడు అల్లూరి శివారెడ్డి, ఏలేటి మహేందర్ రెడ్డి, దావుల భోజన్న, జహీర్, వెంకటరమణ, జంగు, విశాల్ పాల్గొన్నారు.

ధరలు తగ్గించేంత వరకు పోరాటం

నార్నూర్: మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నిరసన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పాల్గొన్నారు. గ్యాస్ సిలిండర్, కట్టెల మోపుతో నిరసన తెలిపారు. కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావు, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతరావు దుర్గే, మెస్రం హన్మంతరావు పాల్గొన్నారు.

తాంసి: కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలని జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మహిళలు, పార్టీ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నానాదాలు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అరుణ్, నాయకులు కృష్ణ, గోవర్ధన్, రమణ, రఘు పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఖాళీ సిలిండర్లతో బైఠాయించారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఇందులో జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, సర్పన్ లింగారెడ్డి, వేణుగోపాల్ యాదవ్, గణేష్ యాదవ్, దుమాల దేవన్న, జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.

ఉట్నూర్: సిలిండర్ ధరలు తగ్గించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కందుకూరి రమేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, నాయకులు సుజాత, అజీమొద్దిన్, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, సీతారాం పాల్గొన్నారు.

సిలిండర్లతో నిరసన

తలమడుగు: మండల కేంద్రంలోని అంతర్‌రాష్ట్ర రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు సిలిండర్లతో నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్, అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేదల నడ్డి విరిగేలా గ్యాస్ ధరలను పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంటి, ప్రకాష్, మహేందర్, గంగారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై చేపట్టిన నిరసనలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొన్నారు. బీజేపీ అంబానీ, ఆదానీలను దేశాన్ని తకట్టు పెట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరాడ్ బ్రహ్మానంద్, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.


నార్నూర్: నిరసన తెలుపుతున్న జెడ్పీ చైర్మన్


బోథ్: ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


తాంసిలో..

ప్రతీ గింజ కొనుగోలు చేస్తాం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న


శనగ కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామన్న


జైనథ్: రైతులు పండించిన శనగ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం జైనథ్ మార్కెట్ యార్డ్‌లో శనగ కొనుగోళ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులపై అవలంభిస్తున్న మొండి వైఖరిని మార్చుకోవాలన్నారు. కేవలం 25 శాతం పంటను కొనుగోలు చేసి 75 శాతం పంటను రైతులు ఎక్కడైనా అమ్ముకోవాలని ప్రశ్నించారు. ఎరువులపై సబ్సిడీని ఎత్తివేసి రైతుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. రోజురోజుకు నిత్యావసర ధరలు పెంచుతూ.. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, జెడ్పీటీసీ అరుంధతి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ష సునీల్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, సర్పన్ లింగారెడ్డి, గణేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కట్టెలు తెచ్చుకునేందుకు అనుమతివ్వండి


వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోథ్: కేంద్రం ప్రభుత్వం సిలిండర్‌పై రూ. 50 పెంచడంపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సిలిండర్ కొనలేని పరిస్థితి ఉండడంతో అడవుల నుంచి ఎండు కట్టెలు తెచ్చుకోవడానికి అనుమతి ఇవ్వాలని అటవీ అధికారులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ నిత్యావసర ధరలు పెంచుతూ.. పేదలపై భారం మోపుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, శేఖర్, రాజశేఖర్, మెరుగు భోజన్న, అనిల్, చందు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే


సన్మానిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నను మహారాష్ట్రలోని ఇంగన్‌ఘాట్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వసంతరావు ముండే శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహారాష్ట్రలో బీఆర్‌ఎస్ బలోపేతం, తెలంగాణలోని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మనోహర్, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

బోథ్: మండల కేంద్రానికి చెందిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్‌కు ఇటీవల జాతీయస్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా దుర్గం ట్రస్టు చైర్మన్ దుర్గం శేఖర్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్, మోహన్, మహేష్, రఘు, రాము పాల్గొన్నారు.

‘బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి’

ఆదిలాబాద్‌రూరల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తాంసి బస్టాండ్ ప్రాంతంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని బీజేపీ, బీఆర్‌ఎస్ స్వీట్లు పంచుకున్నారు కానీ, పనుల్లో పురోగతి లేదన్నారు. జిల్లాలో పర్యటించే అర్హత ఆయనకు లేదన్నారు.

అభివృద్ధిపై సమీక్ష సమావేశం

బోథ్: మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శుక్రవారం ఎంపీపీ ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023- 24 సంవత్సరానికి చేపట్టే పనులపై చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించడం అభినందనీయం

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని అన్నారు. గతంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాదయాత్రను కలెక్టరేట్ వరకు చేపట్టడం జరిగిందన్నారు. శుక్రవారం రోడ్డు పనులు ప్రారంభించడంతో ప్రజలతో కలిసి ఆమె సంబురాలు జరుపుకున్నారు.

విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన ఇంద్రాదేవి ఆలయంలో ఈనెల 25, 26న నిర్వహించే కలశం ఆవిష్కరణ కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చహకటి నాగోరావ్ శుక్రవారం కోరారు. ఆలయ పూజారి చహకటి సుర్యరావ్, ఆదివాసీ సంఘాల పెద్దలు మడావి ఇంద్రు, గేడం జ్ఞానేశ్వర్, మారుతి డోంగ్రె, మడావి భీంరావ్, దేవ్‌పూజే మారుతి, కోరెంగా సుంకట్‌రావ్, మెస్రం నాగ్‌నాథ్, జుగ్నాక్ భరత్ పాల్గొన్నారు.

సమాచారం

నేటి నుంచి శనగ కొనుగోళ్లు

తాంసి: మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో నేటి నుంచి శనగ కొనుగోళ్ల ప్రారంభించనున్నట్లు సహకార సంఘం సీఈవో కేశవ్ తెలిపారు. తాంసి, భీంపూర్ మండలాల రైతులు గ్రామాల వారీగా వారికి కేటాయించిన తేదీలలో పంటను మార్కెట్‌యార్డుకు తీసుకురావాలన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

నేరడిగొండ: మండలంలోని వడూర్‌లో శనివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని దేశ్ పాండే పరివారం, వడూర్ గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. గణపతి గౌరి పూజలు నిర్వహించడం జరుగుతుందని, శ్రీగోపాలకృష్ణ మఠం పీఠాధిపతి యోగానంద సరస్వతి, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

బోథ్: బోథ్ మండల కేంద్రానికి ఎమ్మెల్యే బాపురావు శనివారం రానున్నట్లు బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి ప్రాక్టీకల్ పరీక్షలు

నేరడిగొండ: ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు శనివారం నుంచి ప్రాక్టీకల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షబానా తరన్నుం తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నైతికత, మానవ విలువ (ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్) పరీక్ష ఉంటుందని, 6న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పర్యావరణ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


మాట్లాడుతున్న బలరాం జాదవ్

నేరడిగొండ: క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తేజాపూర్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఆటలతో పాటు చదువులో రాణించాలని సూచించారు. క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, పోతారెడ్డి, జంగం పెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రెండేళ్లకోసారి డీఎస్సీ

- డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్


కరపత్రాలను అందజేస్తున్న సాజిద్‌ఖాన్

ఆదిలాబాద్‌అర్బన్: నిరుద్యోగ యువతీ, యువకులు అధైర్యపడొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండేళ్లకోసారి డీఎస్సీ నిర్వహిస్తామని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. ఉద్యోగాల ఖాళీలు, వాటి భర్తీ కోసం ప్రతి ఏటా క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని బాలాజీనగర్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ అభివృద్ధి పనుల హామీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని, రైతులు పండించిన పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్‌రెడ్డి, సంతోష్, శంసోద్దీన్, నగేశ్, చరణ్‌గౌడ్, శివాజీ, ఇలియాస్‌ఖాన్, సమీప్, సంజయ్, సాదిక్, వసీంఖాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు కలిగి ఉండాలి


మాట్లాడుతున్న ఎంవీఐ హరీంద్రకుమార్

నేరడిగొండ: వాహనదారులు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని ఎంవీఐ హరీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడూర్ గ్రామాన్ని సందర్శించారు.ఎంపీటీసీ అంబేకర్ పండరి, సర్పంచ్ గాదె సమతలతో కలిసి రవాణాశాఖ రికార్డు ప్రకారం ఆరు వాహనాల పన్నులు చెల్లించలేదన్నారు. 3 గూడ్స్ క్యారేజ్, ఒక ట్రాక్టర్, హార్వెస్టర్, ఒక మ్యాక్స్ క్యాబ్ వాహన యజమానుల ఇళ్లను సందర్శించారు. పన్ను చెల్లింపు గురించి వివరించారు. ఒకవేళ వాహనాలు పట్టుబడితే 200 శాతం జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ లాలు, గ్రామస్తులు గాదె శంకర్, ఫయ్యాజ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి


దిపేందర్‌సింగ్ మహరాజ్ ఆశీర్వాదం తీసుకుంటున్న గ్రామస్తులు

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత మార్గంలో నడవాలని పంజాబ్ రాష్ట్రంలోని కద్దార్‌పూర్ గ్రామానికి చెందిన దిపేందర్‌సింగ్ మహరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగట్లలో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు పలు ఆధ్యాత్మిక విషయాలు బోధించారు. అంతకు ముందు మహరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సాబ్లే నానక్‌సింగ్, దర్యవ్‌సింగ్ మహరాజ్, గులాబ్‌సింగ్ మహరాజ్, పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్‌సింగ్, సర్పంచ్ స్వర్ణాంజలి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

బోథ్: ఆధ్యాత్మికంతతోనే మానసిక ప్రశాంత లభిస్తుందని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పట్నాపూర్‌లో సద్గురు పూలాజీ బాబా ఆశ్రమాన్ని సందర్శించారు. పూలాజీ బాబా ఆధ్యాత్మిక సందేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఆశ్రమం వద్ద బోరు వేయించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ఇంద్రవెల్లి: మండలంలోని ధనోర(బి) గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి ఇల్లు శుక్రవారం ప్రమదవశాత్తు కాలిపోయింది. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో నారాయణ, తోటి ఉపాధ్యాయులు బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆత్రం తిరుపతి కూతురు శ్రావణి ఏడో తరగతి చదువుతుందని, మానవత్వంతో నిత్యావసర సరుకులు అందించడం జరిగిందన్నారు. సర్పంచ్ యేర్మ జాకేశ్వర్, ఉప సర్పంచ్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లోనే కార్యాలయాలు


ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్

- ఇరుకు గదుల్లోనే విధులు
- ఇబ్బంది పడుతున్న అధికారులు, ప్రజలు

సిరికొండ: పరిపాలనా సౌలభ్యం కోసం 2016లో నూతన మండలాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ సిరికొండ మండలంలో మాత్రం ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. రెవెన్యూ కార్యాలయాన్ని మండల కేంద్రంలోని పశువైద్య దవాఖానాలో ప్రారంభించారు. పశువైద్యశాలను అద్దె గదిలో ఏర్పాటు చేశారు. రెవెన్యూ కార్యాలయానికి స్థలం సరిపోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంలో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడంతో ప్రత్యామ్నాయంగా పంచాయతీ కార్యాలయంలో వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్న ఒక్క పోస్టాఫీసు కూడా సొంత భవనం లేకపోవడంతో గత కొన్ని ఏళ్లుగా చిన్న అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు.

తప్పని తిప్పలు..

సొంత భవనాలు లేకపోవడంలో అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇరుకు గదుల్లో పనులు చేస్తూ.. కాలం వెళ్లదీస్తున్నారు. సొంత భవనాలు ఉంచి ఉంటే అధికారులు మరింత ఉత్సాహంతో పని చేస్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సొంత భవనాలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



సొంత భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలి. మండలం అభివృద్ధి చెందాలంటే పూర్తిస్థాయి అధికారులు, కార్యాలయాలు ఉండాలి. ప్రభుత్వం జాప్యం చేయకుండా సొంత భవనాలు నిర్మించాలి.

– పెందుర్ అమృత్‌రావు, ఎంపీపీ

సమీకృత భవవం నిర్మించాలి



ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందాలంటే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కచోట ఉండేలా స మీకృత భవనం నిర్మించాలి. మండలం ఏర్పాటు చేసి ఏళ్లు అవుతున్నా.. ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మించలేదు.

– సూర్యవంశీ ప్రహ్లాద్, రాంపూర్